తురగా (మోచర్ల) జయశ్యామల

# రక్షాబంధనం

అల్లకల్లోలంగావున్న క్లాసు ఒక్కసారిగా నిశ్శబ్దమయిపోయింది.

అంటే, క్లాసులోకి లెక్చరర్ శ్రీరామ్ అడుగు పెట్టాడన్నమాట.

శ్రీరామ్ అడుగుపెడుతూనే, అతని కళ్ళు ఆడపిల్లల బెంచీల్లో మొదటివరుసలో వున్న అమ్మాయిలవేపు తిరుగుతాయి.

అలా తిరిగి అతని కళ్ళు కాంతివంతాలయితే అక్కడ, వీనస్ వున్నదన్నమాటే.

వీనస్ అంటే ఉరఫ్ భావన.

భావనకి 'వీనస్' అని ఆక్లాసులోను, అసలా కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులందరూ, ఆమె సౌందర్యానికి ముగ్ధులయి యిచ్చిన బిరుదు.

అయితే, భావనకాబిరుదు యివ్వడంలో అపహాస్యం, అవహేళనా కొంచెమయినాలేదు. ఎందుకంటే, భావనకాపేరు తగినట్లుంటుంది.

శ్రీరామ్ లెక్చరర్‌గా కొత్తగా, అసలు మొట్టమొదటి సారిగా ఆ వూరికి, ఆ కాలేజీలో లెక్చరర్‌గా, భావన వాళ్ళక్లాసుకే మొదటిసారిగా వచ్చాడు. అతను వచ్చి ఆరునెలలయింది.

అతను మొదటిసారిగా క్లాసు తీసుకోడానికి వచ్చినప్పుడు, క్లాసులో విద్యార్థులంతా ఆ రాబోయే కొత్త లెక్చరర్‌గారిని భయపెట్టాలని వీడిపించాలని గట్టిగా నిశ్చయించుకున్నారు.

అలాగే శ్రీరామ్ క్లాసులో అడుగుపెట్టే సమయానికి చాలా హడావుడిగా, పెళ్ళిపందిట్లో వున్నట్లున్నారు. ఒకడు 'దమ్‌రో... దమ్...' అంటూ గార్ధభ స్వరంతో పాడేస్తున్నాడు. మరొకడు డెస్కునే దబదబ మద్దెలలా వాయించేస్తున్నాడు. యింకొకడు కూర్చునే ట్విస్ట్‌చేస్తున్నట్లు పూనకంవచ్చినట్లు వూగిపోతున్నాడు. మరొకడు రాజబాబు పెళ్ళిమంత్రాలు అనర్గళంగా ఎవరికో అప్పచెబుతున్నట్లు చెబుతున్నాడు. ఆడపిల్లలు వాళ్ళుచేసే అల్లరి చూస్తూ చాటున కిసుక్కున నవ్వుకుంటున్నారు

ఆ సమయంలో లోపలకు వచ్చిన కొత్త లెక్చరర్ శ్రీరామ్‌నిచూడగానే అమ్మాయిలందరూ గౌరవంగాలేచి నిలుచున్నారు. అబ్బాయిలు లేచి నుంచున్నారు తమతమ అల్లర్లు ఆపేసి.

కొత్తగావచ్చే లెక్చరర్ ఏ నడివయసువాడో అనుకున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ, వయసులో చిన్నవాడు అయిన శ్రీరామ్‌నిచూడగానే ఆశ్చర్యం వేసింది.

శ్రీరామ్ తన సీటువద్ద నిలబడి ఓసారి క్లాసంతా కలయజూసాడు. అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ కలసి ఓ పాతిక మందివరకు వున్నారు. సంవత్సరం క్రితంవరకూ తనూ అలా ఓ విద్యార్థిగా అలా బెంచీలో అందరిమధ్య కూర్చునేవాడు. ఇప్పుడు... ఇప్పుడు... విద్యార్థులందరికీ పాఠాలు బోధించే ఉపాధ్యాయుడైపోయాడు. శ్రీరామ్ మనసులో వర్ణించనలవిగాని అనుభూతి ఏదో కలిగింది. క్లాసంతా కలయజూస్తున్న శ్రీరామ్ దృష్టి. అమ్మాయిలవేపు మొదటిబెంచీలో మధ్యగా కూర్చున్న అమ్మాయి దగ్గర ఆగిపోయింది. ఆ అమ్మాయి కొత్తలెక్చరర్ వంక ఆసక్తిగా, ఆశ్చర్యంగా చూస్తోంది. ఆ అమ్మాయి అలా చూడడం చాలా విచిత్రంగా అనిపించింది శ్రీరామ్‌కి. పైగా ఆ కళ్ళల్లో ఏదో అయస్కాంతంలాంటి ఆకర్షణ శ్రీరామ్ దృష్టిని చటుక్కున తిప్పుకోనివ్వలేదు. అతనలా మైమరచిపోయినట్లు చూస్తూంటే, వెనకాల బెంచీలో ఎవరో ఓ కుర్రాడు చిన్నగా విజిల్ వేసాడు.

చటుక్కున తలతిప్పి ఆ విజిల్‌వచ్చినదిక్కుగా చూసాడు శ్రీరామ్. బుద్ధిగా అందరూ, అమాయకంగా తనవంకే చూస్తున్న ఆ అబ్బాయిలలో ఎవరు విజిల్ వేసిందీ గ్రహించలేకపోయాడు శ్రీరామ్.

అటెండెన్స్ తీసుకునేముందు అందరికీ తనని తాను పరిచయం చేసుకున్నాడు శ్రీరామ్.

"నా పేరు సి. శ్రీరామ్..." అని అతను ఇంకా ఏదో చెప్పబోతూండగానే, "సి...అంటే ఏమిటి?" అనడిగారెవరో వెనుకబెంచీలోంచి.

ఆ అడిగిందెవరో తెలియని శ్రీరామ్, అడిగే ధైర్యం వున్నవారు ఎదురుగావచ్చి అడగవచ్చు..! అన్నాడు.

"మాకలాంటి అలవాటు లేదు!"

"సరే అయితే.. సి అంటే చామాకులవారు...!"

శ్రీరామ్ మాట పూర్తికాకుండానే కిసుక్కున నవ్వారు, ఎవరో.

"మా ఇంటిపేరు అంత నవ్వుతెప్పించేదిగా వుందా?"

"ఊ" అంటూ మూల్గారెవరో నీరసంగా.

"చూడండి...మీరందరూ చిన్నపిల్లలుగారు... బాధ్యతెరగవలసిన విద్యార్థులు... మొదటి క్లాసు కాబట్టి కాసేపు తమాషా చేస్తున్నాం...నా పరిచయం అయిపోయింది కాబట్టి మీఅందరిపరిచయం నేను చేసుకోవాలనుకుంటున్నాను!" అంటూనే ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థులను పరిచయం చేసుకున్నాడు శ్రీరామ్. ఆపరిచయంలో తనవంక ఆసక్తిగా, ఆశ్చర్యంగా చూస్తున్న అమ్మాయి పేరు 'భావన' అని తెల్సుకున్నాడు. 'ఎంత అందమైన పేరు! ఆ అమ్మాయికి తగినట్లుంది. ఒక్కసారి చూడగానే ఎదుటివారి హృదయంలో ఆ అందమైన భావనగానే మిగిలిపోతుందామె!' అని అనుకోకుండా వుండలేకపోయాడు. క్లాసులో అందరిని పరిచయంచేసుకునేసరికి అర్ధ పీరియడ్

ఆ రాత్రి అంతా ఆలోచించి, ఆలోచించి చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు శ్రీరామ్. తన మనసు నిర్ణయం ఓ ఉత్తరంద్వారా భావనకు తెలియబర్చాలని. రేపు భావన తన దగ్గరకు వచ్చినప్పుడే యివ్వాలి....

అంటూ సవరించుకోసాగాడు.

యింకో విద్యార్థి గుర్రం సకిలిస్తున్నట్లుగా సకిలించాడు మరోడు నిద్రవచ్చేస్తున్నట్లు నోరు కొండగుహలా తెరిచి నోటిదగ్గర చప్పట్లుకొడుతున్నట్లు చిటికెలు వేసుకోసాగాడు. యింకోడు కుక్కలా 'భౌ! భౌ!' అన్నాడు. మరోడు ఆ కుక్కని తరిమికొడుతున్నట్లు ఛీ,ఛీ అన్నాడు. క్లాసంతా ఘొల్లున నవ్వులునిండాయి. అంతవరకు వాళ్ళందరి తీరూ గమనిస్తున్న శ్రీరామ్‌కూడ వాళ్ళతో సరిగా ఫక్కున నవ్వేసాడు.

శ్రీరామ్ నవ్వేయడంతో విద్యార్థులందరూ తెల్లబోయిచూసారు. అతను తమని అదిలిస్తాడని. అప్పుడు మరింత నిర్లక్ష్యం ప్రదర్శించి అతనా క్లాసునుంచి వెళ్ళిపోయేలా చెయ్యాలనుకున్నవాళ్ళ ప్లాను తలక్రిందులయింది,

"ఈ క్లాసులో మనుష్యులేగాక, పిల్లులు. కుక్కలు గుర్రాలుకూడా వున్నట్లు తెల్సింది నేను జంతుశాస్త్రం, వాటికి పాఠాలు ఎలాచెప్పాలో నేర్చుకురాలేదే!" అన్నాడు ఆశ్చర్యంగా.

"తక్షణం నేర్చుకురండి!" వెనుకనుంచి ఎవరో అన్నారు

"ఓ.కే!" గంభీరంగా అన్న శ్రీరామ్



గడిచిపోయింది. మిగిలిన కాస్త సమయం ఏదేనా లెసన్ చెబుదామని పుస్తకం తీసాడు.

అయితే కొత్తగావచ్చిన ఆ లెక్చరర్‌ని ఎలాగయినా ఏడిపించాలని, హడలగొట్టాలని చూస్తున్న విద్యార్థులు కొందరు, అతను పుస్తకం చేతిలోకి తీసుకోగానే 'హాచ్' అని ఒకడు తుమ్ము తెచ్చుకొని మరీ తుమ్మాడు.

"పాపం! చాలా జలుబుచేసినట్లుందే!" అన్నాడు శ్రీరామ్ కాస్త వ్యంగ్యంగా.

"మరేసార్...!" అంతకంటె వ్యంగ్యంగా జవాబిచ్చాడతను.

ఘొల్లుమన్నారు క్లాసులో అందరూ.

ఇంతలో మరొక విద్యార్థి ఏదో సంగీతకచేరీ మొదలెట్టబోతున్నట్లుగా కంఠం "అహా..అహా..!"

ఆ పీరియడ్ పూర్తయినట్లుగా గంట విన్పించడంతో, ఈరోజు మొదటిక్లాసు...మీరూ సరదాగా తీసుకున్నారు...నేనూ సరదాగా తీసుకున్నాను. రేపటినుంచి క్లాసెస్ చాలా శ్రద్ధగా జరగాలి. బై! అంటూనే రూముబయటికినడిచాడు శ్రీరామ్.

"మొండిఘటమే!" విద్యార్థులు వాళ్ళల్లోవాళ్ళు తీర్మానించుకున్నారు శ్రీరామ్ గురించి.

అయితే, ఆ తర్వాత రోజునుంచి శ్రీరామ్ పాఠంచెప్పే ధోరణికి విద్యార్థులందరూ ముగ్ధులై వినేవారు. పాఠం పాఠంలా చెప్పడతను. పుస్తకంలో ఒక్కో విషయం వివరిస్తూ, మధ్యమధ్య జోక్స్‌వేస్తూ, విద్యార్థులందరూ తన జోక్‌కి నవ్వుతూండగానే సడెన్‌గా పాఠంలో కొన్ని ప్రశ్నలడుగుతూ విద్యార్థుల తెలివినీ జ్ఞాపకశక్తిని పరీక్షించేవాడు. అతనిక్లాసుంటే ఏ విద్యార్థి గైరుహాజరవడు. శ్రీరామ్‌కి అంతే! వాళ్ళ క్లాసు తీసుకోవాలంటే రెట్టింపు ఉత్సాహంగా వస్తాడు. వాళ్ళ క్లాసు వున్నప్పుడు ఒంట్లో అనారోగ్యంగా వున్నా ఎప్పుడూ మానడు. అందుకు కారణం భావన.

క్లాసులో అడుగుపెట్టిన మొట్టమొదటిరోజునే భావన అతనిని ఆకర్షించింది. రోజూ అతను క్లాసులోకి వస్తూనే ముందువరుసలోనేవున్న భావన కళ్ళలో కళ్ళు కలపందే అతనికి తోచదు. అలా భావన కళ్ళతో తను కళ్ళు కలవగానే తడబడుతూ చూపులు తిప్పేసుకునే భావన ఎంత అందంగా వుంటుంది. ఎడం మోచేయి డెస్క్‌మీద ఆనించి, అరచేతిలో గడ్డం పెట్టుకొని, వ్రేళ్ళకొసలు ఎడం చెక్కిలిని నొక్కుతుండగా, అరమోడ్పు కనులతో, తను పాయింట్స్ చెబితే నోట్సు రాసుకోవడానికి సిద్ధంగా కాప్ తెరిచిన పెన్ను కుడిచేతిలో పెట్టుకొని, అతిశ్రద్ధగా తను చెబుతున్న పాఠం వినే భావన అంటే శ్రీరామ్‌కి ఎంతో అభిమానం. అంతకుమించి ఇష్టం. వర్ణించనలవికాని ఆనందం అనిపిస్తుంది. ఒక విధంగా భావన సౌందర్యం అతని మదిలో తిష్ట వేసింది. అంతేగాదు. భావన జీనియస్. శ్రీరామ్ ఏ ప్రశ్న అడిగినా తికమక పడకుండా సవ్యంగా, చక్కగా జవాబిస్తుంది కరెక్టుగా. తెలివితేటలు, చదువులో ముందువున్న విద్యార్థినిగాని, విద్యార్థిగాని ఏ ఉపాధ్యాయుడైనా అభిమానిస్తాడు. పైగాతెలీనిది, అర్థంగానిది ఏ విషయమైనాసరే నిర్భయంగా అక్కడికక్కడే అడిగి సందేహం నివృత్తి చేసుకుంటుంది. ఆ ప్రవృత్తి శ్రీరామ్‌కి నచ్చింది. వాళ్ళ క్లాసుకోసం శ్రీరామ్ వేచిచూస్తూంటాడు. అలాగే భావనగాక క్లాసులో అందరు విద్యార్థులు శ్రీరామ్ క్లాసుకోసం ఎదురు చూస్తూవుంటారు.

* * *

లీజరు పీరియడ్‌తో స్టాఫ్‌రూములో కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు శ్రీరామ్.

అతని ఆలోచనలనిండా భావన నిండివుంది. ప్రశాంతమూ, నిర్మలమూ అయిన విశాల నేత్రాలలో గడ్డంక్రింద చెయ్యి ఆన్చుకుని, కూర్చుని, ఎదురుగా తనవంకే చూస్తున్నట్లుగా అన్పించింది. భావన అందం, నిరాడంబరమయినది. నిండుకుండలా, నిండుగా వుంటుందెప్పుడూ. ఈ ఆర్నెల్లుగా 'భావన' రూపం అతని మదిలోనిండిపోయింది. ఒక్కరోజు ఆమె కారణంగానయినా క్లాసుకు రాకపోతే, చూడకపోతే అతనికితోచదు. ఆ రోజు అతనిలోని చైతన్యం చచ్చిపోయినట్లు, మిగతా విద్యార్థులకు పాఠం చెప్పాలని కూడా అన్పించదు. కాని, తప్పదు, అది అతనిడ్యూటీ. భావనని చూడనిరోజున ఏదేదో పోగొట్టుకున్నట్టు 'డల్'గా అయిపోతాడు. ఈ కొద్దికాలంలో భావన ప్రభావం తనమీద ఎంత బలీయంగా పడిందో తలుచుకుంటే అతనికే ఆశ్చర్యమనిపిస్తుంది. ఒక్కరోజున యిద్దరూ మాట్లాడుకోలేదు. క్లాసులో తను పాఠం చెప్పడం...భావన వినడం... తెలీనివి అడిగి తెలుసుకోవడం...అంతే!

కాని, భావనని చూడగానే తన మనసెందుకో అలా నర్తిస్తుంది. భావనని చూడగానే తనమనసుకెంతో హాయి అన్పిస్తుంది. తనకేకాదు. తనని చూడగానే భావన మదిలోను ఏదో అలజడికలుగుతుందనుకుంటాను. అందుకే తనని చూడగానే, కలవరపడిపోతున్నట్లు చూపులు తిప్పుకుంటుంది. భావన...భావనని తన జీవిత భాగస్వామిగా చేసుకుంటే...అవునూ చేసుకుంటే...ఆ ద్విగుణీకృతమైన సౌందర్యానికి తను అధిపతి అయితే... నిజంగా తనకంత అదృష్టమా? భావన అంగీకరిస్తుందా? భావన అంగీకరిస్తే, తనపక్కనుంచి ఏ అభ్యంతరమూ ఉండదు. తన ఇష్టాన్ని తన తల్లితండ్రులు కాదనరు... భావనని అడిగితే... ఎలా...నేరుగా అడగడమా? ప్రేమ లేఖ రాయడమా...?

"ఎక్స్క్యూజ్‌మీ, సర్!" ఆలోచనలో మునిగివున్న శ్రీరామ్ ఉలిక్కిపడి తల తిప్పి చూసాడు.

ఎదురుగా భావన...చేతిలో పుస్తకాలతో... చిన్నచిన్న పువ్వులున్న లేత నీలిరంగు ఆర్గెండీ చీర...అదేరంగు బ్లవుజులో మబ్బుకన్యలా...

మనసు పులకించింది శ్రీరామ్‌కి. అతని ముఖం దీప్తివంతమయింది. "ఓహ్! మీరా!" అన్నాడు ఆనందంగా. ఆ సమయంలో స్టాఫ్ రూములో అతనుతప్ప మరెవరూలేరు. "ప్లీజ్ బి సీటెడ్!" అంటూ కుర్చీ చూపించాడు.




## తగవులు

"ఆస్తులకోసం వూరికే తగూలాడుకుంటారెందుకు?" అడిగాడు సన్యాసిరావు. బైరాగిని.

"సంపాయించుకునే దమ్ముల్లేక..." చెప్పాడు బైరాగి.

—కె. లక్ష్మణ్‌ప్రసాద్ (విశాఖపట్నం)

ముద్దు —ప్రమోద్





**పోటీ?**

"నువు జైలుకెందుకు వచ్చావు భాయ్?" అడిగాడో ఖైదీ, కొత్తగా వచ్చిన ఖైదీని.

"పోటీపడడంవల్ల..." చెప్పాడు కొత్త ఖైదీ.

"పోటీ ఎవరితో?" అడిగాడు మొదటి ఖైదీ.

"ప్రభుత్వంతో. వాళ్ళు ముద్రించినట్లే నేను కూడా రూపాయి నోట్లు అచ్చేశా..." చెప్పాడు కొత్త ఖైదీ.

—జి.ఎస్. శర్మ (అమలాపురం)

"థాంక్యూ, సార్ !" భావన చెబుతూకూర్చుని "సార్ ! మీ రే మనుకోనంటే ఒక్క విషయం!" నెమ్మదిగా అంటూ కళ్ళెత్తి అతని ముఖంలోకి చూసింది భావన.

శ్రీరామ్ కళ్ళు ఆర్పడం మరచినట్లుగా చూస్తున్నాడు భావనవంక చెప్పండి ! కుతూహలంగా ముందుకు వంగాడు.

"రేపు మన కాలేజీకి హాలీడేకదా, సార్ ! రేపుదయం నేనోసారి మీ రూముకి రాదల్చుకున్నాను. మీ కభ్యంతరం లేకపోతే..." అంటూ ఆగింది, భావన చేతిగోళ్ళ వంక చూసుకుంటూ.

శ్రీరామ్ మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కింది. వెదకబోయిన తీగ కాళ్ళకు తగిలినట్లయింది. "నో అబ్జెక్షను ! తప్పకుండా రండి ! ఏం, మీకు లెసెన్స్‌లో ఏమయినా డౌటువుందా?"

"ఊహూ... రేపు మీ రూము కొచ్చినప్పుడు చెబుతాను !" సన్నగా నవ్వుతూ అని "వస్తాన్ సార్ !" అంటూనే భావన లేచి వెళ్ళిపోయింది.

శ్రీరామ్ భావన వెళ్ళిపోయిన వేపేచూస్తూండిపోయా డొక్క క్షణం. అతని మనసు ఆనంద లహరులలో తేలిపోసాగింది. భావన తన రూము కొచ్చి ప్రత్యేకంగా తనతో మాట్లాడేదేముంది? ఒకవేళ తనలానే భావనకూడా తన గురించి ఆలోచిస్తూందేమో. అదే నిజమయితే... రాత్రి అంతా జాగ్రదావస్థలోనే తెల్లారిపోయింది. తన మనసులోని మాట భావన కెలా తెలియజేయాలా అని ఆలోచించాడు. భావన ఎదురుగావచ్చి కూర్చుంటే తనకసలు నోటమాట రాదేమో ! తన మనసును విప్పి చెప్పలేడేమో... అయినా అసలు భావన ఎందుకు వస్తున్నట్లు... వచ్చి చెబుతుంది?

ఇంతకుముందెప్పుడు ఇటువంటి అవస్థ ఎదుర్కొనలేదు. కాలేజీలో చదువుకునే రోజుల్లో అతను, అతని క్లాసులోనేగాక విద్యార్థినీ విద్యార్థులందరికీ అతను 'హీరో'లా చెలామణిఅయ్యాడు. అతను అందగాడు కాదనడానికి వీలులేదు. ఎంతో మంది ఆడపిల్లలు అతని స్నేహంకోసం ప్రాకులాడారు. ఒకరిద్దరు అమ్మాయిలు అతనికి తెగించి ప్రేమలేఖలు కూడా రాసారు. శ్రీరామ్ అవన్నీ సరదాగానే తీసుకున్నాడుగాని, సీరియస్ పట్టించుకోలేదు. అతని క్లాసులో అందమైన అమ్మాయిలు లేకపోలేదు. కాని, ఎవ్వరూఅతనిని ఆకర్షించి, మనసుకు దగ్గర కాలేదు... అందుకే అతనికి ప్రేమించడం... దానితాలూకు నిరీక్షణ... తియ్యదనం అతనికంతగా తెలియవు.

కాని... కాని... ఇప్పుడీ భావన... చూసిన క్షణం ఎటువంటిదోగాని, ఒక్కక్షణం కూడా మనసులోంచి తొలగిపోవడంలేదు... ఆమెగురించి ఆలోచించకుండా, ఆమెను చూడకుండా, ఆమెకు దూరంగా ఒక్క క్షణంకూడా ఉండలేననిపిస్తోందిప్పుడు అతనికి. ప్రేమంటే ఎంతతియ్యటి బాధాకరమైనదో అతనికిప్పుడు బాగా అర్థమవుతోంది. అందుకే ప్రేమకే అంకితమై చిరస్మరణీయులై పోయినవారికి చేతులెత్తి నమస్కరించాలనిపిస్తూంది.

ఆ రాత్రి అంతా ఆలోచించి, ఆలోచించి చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు శ్రీరామ్. తన మనసు, నిర్ణయం ఓ ఉత్తరం ద్వారా భావనకు తెలియబర్చాలని. రేపు భావన తన దగ్గరకువచ్చినప్పుడే యివ్వాలి... భావనకూడా అదే విషయం ఎత్తితే...

శ్రీరామ్ రాత్రి చాలాసమయం కూర్చుని, ఎలాగో ఓ దస్తా కాగితాలు పాడుచేసి, చివరికి ఓ చిన్న ప్రేమలేఖ యిలారాసాడు.

"భావనా !

యిలా రాస్తున్నందుకు ఏమీ అనుకోవుకదూ ! నాకు ప్రేమలేఖలు రాయడంరాదు. ఎంతో ప్రయత్నంమీద ఇదిరాయగలిగాను. నవ్వుకోవుకదూ ! భావనా ! నీ పేరులానే నువ్వు చాలా నాజూకైనదానివి, అందమైనదానివి. మొదటి చూపులోనే నా హృదయాన్ని దోచుకున్నావు. నా హృదయాన్ని నీ కోసం కోవెలగా మలచాను. అందులో

ప్రాక్టికల్స్ —మల్లిక్



నిన్నో దేవతలా ప్రతిష్ఠించుకోవాలనిపించింది. నిజం భావనా! నన్ను ఈ పాతికేళ్ళ జీవితంలో ఆకర్షించిన మొట్టమొదటి స్త్రీవి నువ్వు. ఎందుకో నీ సహచర్యంలో నా జీవితం హాయిగా గడిచిపోగలదని నా నమ్మకం. నీకూ అలా అనిపిస్తే మన జీవితాలని వివాహబంధంతో పెనవేయడానికి నాకెటువంటి అభ్యంతరమూలేదు. నీ అంగీకారం లేకుంటే నీ అభిప్రాయంకోసం ఎదురుచూస్తూ.

నీవాడు కావాలనే కోరుకునే
శ్రీరామ్"

ఆ ఉత్తరం తిరిగి, తిరిగి ఎన్నోసార్లు చదువుకొని, మడిచి జేబులు సొరుగులో పెట్టాడు.

* * *

మరుసటిరోజు ఉదయం 9 గంటలకు భావన శ్రీరామ్ రూముకువచ్చింది. తెల్లనిమెత్తని సిల్కుచీరలో భావన అందం మెరిసిపోతూంది. ఒక్కక్షణ ఆంమెనుంచి చూపులు తిప్పుకోలేకపోయడు.

శ్రీరామ్ ఒంటరి వాడవడంతో కాలేజీకి దగ్గరలోనే ఓ గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. భావనని చూస్తూనే సంతోషంగా ఆహ్వానించాడు.

భావన వచ్చి కూర్చుంది గది నలుమూలలా చూస్తూ.

శ్రీరామ్ కేం మాట్లాడాలో తోచలేదు. అతని హృదయం ఎందుకో దడదడకొట్టుకుంటూంది. మనసంతా ఏదో కంగారు కంగారుగా అన్పించిం. ఫ్లాస్కులో కాఫీ కప్పులోపోసి, "తీసుకోండి!" అంటూ అందించాడు.

"థాంక్స్ సార్!" సిగ్గుపడుతూ అందుకుని మొహమాటపడుతూనే త్రాగింది.

రెండు నిముషాలు మౌనంగాగడిచిపోయాయి. ఏం మాట్లాడాలో ఇద్దరికి తోచనట్లు మూగగా చెరోపక్కకి చూస్తూండిపోయారు.

"మీకు పొయిట్రీ బాగా అర్ధమవుతూందా?" వెధవ ప్రశ్న ఒకటివేసాడు ఏంమాట్లాడాలో తోచక.

"మీరు చెబుతుంటే మాకు అర్ధంకాకపోవడమంటూలేదుసార్...!" నవ్వింది భావన.

తిరిగి నిశ్శబ్దం...మౌనం

భావన ఏదో చెప్పాలని, చెప్పలేక పోతున్నట్లుగా, ఆ ముఖంలో భావాలు అణుచుకుంటున్నట్లుగా అన్పించింది.

శ్రీరామ్ నవ్వుకున్నాడు. మగవాడు. తనే తొందరగా మనసు విప్పి చెప్పడానికి మొహమాటపడిపోతున్నాడు, ఇంక ఆడపిల్ల భావన ఎలా చెప్పగలుగుతుంది! శ్రీరామ్ లేచి జేబులు సొరుగు లాగి అందులో రాత్రి రాసిపెట్టిన ఉత్తరం తీసుకొని, షర్టుజేబులో పెట్టుకొని, తిరిగి వచ్చి భావనకెదురుగా కూర్చున్నాడు.

మరోక్షణం నిశ్శబ్దంగా దొర్లిపోయింది.

భావనవేసుకొన్న తెల్లజాకెట్టుపై అక్కడక్కడ అందంగా కుట్టిన అద్దపు తళుకులను చూస్తూ ఏదో గుర్తుకు వచ్చినవాడిలా ఇవాళ రాఖీపండుగ కదూ? అనడిగాడు నవ్వుతూ.

"అవును, సార్!" అంది భావన మెల్లగా.

శ్రీరామ్ మనసుకి ఆత్రంగా వుంది. జేబులో ఉత్తరం తీద్దామని జేబులో చేయిపెడుతూ 'భావనా...' అంటూ ఏమిటో అనబోయాడు.

కాని, అంతలోనే అడ్డు వచ్చింది భావన. "సార్! నేనిలా మీ గదికి వచ్చినందుకు మీకు ఆశ్చర్యంగా వుందికదూ" కాని, ధైర్యం చేసాను సార్.మిమ్మల్ని మొట్టమొదటి రోజు చూసినప్పుడే నాకు చాలా సంతోషంగా, ఆనందంగా అన్పించింది. ఎందుకో తెల్సా, సార్! మా అన్నయ్య అచ్చం అంతా మీలానే వుండేవాడు. నాకున్న ఒకేఒక అన్నయ్య. ఆ అన్నయ్యకు నేనంటే ప్రాణం...అలాగే నాకు అన్నయ్యంటే...కాని... కాని...ఆమధ్య ఢిల్లీ వెళుతున్నప్పుడు జరిగిన రైలు యాక్సిడెంటులో అన్నయ్య పోయాడు సార్..." భావన కంఠం హఠాత్తుగా గాద్గ రుద్ధమైపోయింది. కంట్లో నిలిచిన కన్నీటిని తుడుచుకునే ప్రయత్నం చేయకుండానే.

"మిమ్మల్ని చూస్తే అన్నయ్య తిరిగి వచ్చినట్లే వుంది, సార్! అన్నయ్యకు ప్రతి సంవత్సరం రక్షాబంధనం కట్టేదాన్ని...ఈ సంవత్సరం మీకు రాఖీ కడదామని..." జేబురుమాలులో పెట్టుకున్న రాఖీని జాగ్రత్తగా తీసి శ్రీరామ్ దగ్గరగా వచ్చింది, కట్టడానికి.

భావన మాటలు వింటూ, రాయిలా బిగుసుకు పోయిన శ్రీరామ్ చేయి, జేబులో ఉత్తరం తీయబోయి అలాగే వుండిపోయింది.

"చెయిదాపండి, సార్! కాదనకండి! మిమ్మల్ని నా అన్నయ్యగా భావించి ఇది కడదామని వచ్చాను" అసంకల్పిత ప్రతీకార చర్యలా అప్రయత్నంగా కుడిచెయ్యి ముందుకు చాపాడు శ్రీరామ్.

*



అబద్ధాలు

"ఏమిటి ఈ మధ్య తెగ అబద్ధాలాడుతున్నావు?" అడిగాడు అజయ్, విజయ్‌ని.

"మొన్న హరిశ్చంద్రుడి కథ చదివాక్లే అంచేత నిజం చెప్పి ఏం ప్రయోజనం లేదని..." అన్నాడు విజయ్.

—ఎమ్. ఆనందరావు (కర్నూలు)

రక్తం —మల్లిక్

